# వ్యాధులు

1. గవదబిళ్లలు (మంప్స్) వ్యాధి ఏ అవయవానికి సంబంధించింది?

ఎ) కాలేయం బి) నాలుక

సి) నేత్రాలు డి) లాలాజల గ్రంథులు

2. పెప్సిన్ అనే ఎంజైమ్ వేటిలో ఉంటుంది?

ఎ) క్లోమ రసం బి) జఠర రసం

సి) పైత్య రసండి) లాలాజలం

3. అమీబియాసిస్ వ్యాధి ఏ అవయవానికి సంబంధించింది?

ఎ) చిన్నపేగు బి) కాలేయం సి) పెద్దపేగు డి) ఆహారవాహిక

4. హెచ్‌బివి ఏ వ్యాధికి వాక్సిన్?

ఎ) మెదడువాపు బి) హెపటైటిస్

సి) క్షయ డి) మశూచి

5. నాలుక ఉండని జీవులు?

ఎ) చేపలు బి) పక్షులు సి) ఎలుకలు డి) పాములు

6. ప్రోటీన్‌ల జీర్ణక్రియ ప్రారంభమయ్యే భాగం?

ఎ) నోరు బి) జీర్ణాశయం సి) చిన్నపేగు డి) పెద్దపేగు

7. దంతాలు ఉండని జీవులు?

ఎ) చేపలు బి) కప్ప సి) రామచిలుక డి) మానవుడు

8. మానవునిలో మొత్తం జీర్ణనాళం పొడవు ఎన్ని మీటర్లు?

ఎ) 1.5 బి) 6 సి) 8 డి) 4

9. కోసేసిన తర్వాత 2-3 వారాల్లోనే తన పూర్వ శక్తిని తిరిగి దాదాపు 85 శాతం వరకూ పెంచుకునే సామర్థ్యం ఉన్న మానవ శరీర అవయవం ? (గ్రూప్-1, 2004)

ఎ) మెదడు బి) కాలేయం సి) మూత్రపిండం డి) శ్వాసకోశం

10. క్లోమం ఏ గ్రంథి?(గ్రూప్-1, 1999)

ఎ) అంతస్రావి బి) బహిస్రావి సి) అంతస్రావి, బహిస్రావి

డి) పైవేవీ కావు

11. కింది వాటిలో కాలేయం పని కానిది?

(గ్రూప్-1, 1999)

ఎ) ఇన్సులిన్ ఉత్పాదన

బి) ఎర్రరక్త కణాల విచ్ఛిన్నత

సి) గ్లైకోజన్ సంశ్లేషణం

డి) బైల్ ఉత్పత్తి

12. మానవుని లాలాజలంలో ఉండే ఎంజైమ్?

ఎ) రెనిన్ బి) ప్రోటియేస్

సి) ఎమైలేస్ డి) లైపేస్

13. విపరీతంగా మద్యం సేవించేవారు సాధారణం గా దేని మూలంగా మరణిస్తారు?

(గ్రూప్-2, జనరల్ స్టడీస్ 2002)

ఎ) బ్లడ్ క్యాన్సర్ బి) సిర్రోసిస్

సి) కాలేయం/కడుపు క్యాన్సర్

డి) గుండె కండరాలు బలహీనపడి, హార్ట్ ఎటాక్ రావడం

14. దంతక్షయ నివారణకు నీటిలో కలిపే రసాయనం?

ఎ) ఫ్లోరైడ్ బి) క్లోరైడ్

సి) బ్రోమైడ్ డి) సల్ఫైడ్

15. హెపటైటిస్ వ్యాధి దేనికి సంబంధించింది?

(గ్రూప్-2, జనరల్ స్టడీస్ 2000)

ఎ) కాలేయంలో మంట

బి) గుండెలో మంట

సి) మూత్రపిండాల్లో మంట

డి) పేగులో మంట

16. ఎంజైమ్‌లు?(గ్రూప్-2, 2000)

ఎ) ఆమ్లాలు బి) ఆల్కహాల్

సి) ప్రోటీన్‌లు డి) కార్బోహైడ్రేడ్‌లు

17. ఏ అవయవం దెబ్బతింటే రూట్‌కెనాల్ థెరపీ చికిత్స చేస్తారు?

ఎ) పళ్లు బి) మూత్రనాళం

సి) రక్తనాళాలు డి) గోళ్లు

18. మానవుని శరీరంలో యూరియా ఎందులో ఉత్పత్తి అవుతుంది?

ఎ) కాలేయం బి) ప్లీహం

సి) మూత్రపిండాలు డి) క్లోమం

19. మానవుని శరీరంలో అతిపెద్ద గ్రంధి?

ఎ) క్లోమం బి) పిట్యూటరీ

సి) కాలేయం డి) థైరాయిడ్

20. కాలేయానికి సంబంధించిన వ్యాధి?

ఎ) హెపటైటిస్బి) మంప్స్

సి) సిర్రోసిస్ డి) ఎ, సి

21. చిన్న పేగుకు సంబంధించిన వ్యాధి?

ఎ) మలేరియా బి) హెపటైటిస్

సి) టైఫాయిడ్ డి) పోలియో

22. కింది వాటిలో కేవలం పిండి పదార్థాలను మాత్రమే జీర్ణం చేసేది?

ఎ) లాలాజలంబి) పైత్య రసం

సి) జఠర రసండి) క్లోమ రసం

23. మానవునిలో అవశేష అవయవం?

ఎ) బాహ్యచెవి దొప్పలోని కండరాలు

బి) జ్ఞానదంతాలు సి) రదనికలు

డి) పైవన్నీ

24. మానవుని నోటిలో ఉన్న లాలాజల ప్రభావం వల్ల చనిపోయే జీవులు?

ఎ) వైరస్ బి) బాక్టీరియా

సి) ప్రోటోజోవా డి) శిలీంద్రాలు

25. జీర్ణక్రియ పూర్తయిన తర్వాత, శోషణం చెందిన పోషక పదార్థాలు మొదట ఏ అవయ వానికి సరఫరా అవుతాయి?

ఎ) గుండె బి) ప్లీహం

సి) కాలేయం డి) ఊపిరితిత్తులు

26. మానవునిలో ఉన్న మొత్తం లాలాజల గ్రంథుల సంఖ్య?

ఎ) 3 బి) 4 సి) 5డి) 6

27. కింది వాటిలో దేనిలో ఎంజైమ్‌లు ఉండవు?

ఎ) పైత్య రసం బి) జఠర రసం

సి) లాలాజలండి) ఆంత్ర రసం

28. ఆమ్ల లక్షణాన్ని కలిగి ఉండే జీర్ణ రసం?

ఎ) పైత్య బి) జఠర

సి) క్లోమ డి) ఆంత్ర

29. ఆహారం స్వరపేటికలోకి వెళ్లకుండా అడ్డుకునే నిర్మాణం?

ఎ) నాలుక బి) ఉపజిహ్వక

సి) కొండనాలుక డి) ఆహారవాహిక

30. జీర్ణక్రియలో జీర్ణాశయం పాత్ర?

ఎ) పిండిపదార్థాలను జీర్ణం చేయడం

బి) ప్రోటీన్‌లను జీర్ణం చేయడం

సి) ఎ, బి

డి) కొవ్వులను మాత్రమే జీర్ణం చేయడం

31. కింది వాటిలో చిన్న పేగుకు సంబంధించి నిజమైంది?

ఎ) జీర్ణ నాళంలో అతి పొడవైన భాగం

బి) అతి ఎక్కువగా జీర్ణక్రియ జరిగే భాగం

సి) జీర్ణమైన పదార్థాలు శోషణం చెందే భాగం డి) పైవన్నీ

32. ఏ అవయవాన్ని శరీరంలోని ఒక రసాయన పరిశ్రమగా పరిగణిస్తారు?

ఎ) ప్లీహం బి) క్లోమం

సి) జీర్ణాశయం డి) కాలేయం

33. ఎంఎంఆర్ అనే వాక్సిన్ ఏ వ్యాధులకు నిరోధ కతను కలుగజేస్తుంది?

ఎ) మీసిల్స్, మెనింజైటిస్, రాబిస్

బి) మంప్స్, మెనింజైటిస్, రూబెల్లా

సి) మంప్స్, మీసిల్స్, రాబిస్

డి) మంప్స్, మీసిల్స్, రూబెల్లా

34. పిండిపదార్థాలను మాత్రమే జీర్ణం చెయ్యడానికి తోడ్పడే గ్రంథులు?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) లాలాజల డి) జఠర

35. మానవుని జీవిత కాలంలో ఒకసారి మాత్రమే ఏర్పడే దంతాలు?

ఎ) కుంతకాలు బి) రదనికలు

సి) అగ్రచర్వణకాలు డి) చర్వణకాలు

36. సాంగ్వివోరస్ జీవులు అంటే?

ఎ) కుళ్లిన పదార్థాలను ఆహారంగా తీసుకునేవి

బి) వృక్ష సంబంధ ఆహారం తీసుకునేవి

సి) మాంసాన్ని ఆహారంగా తీసుకునేవి డి) రక్తాన్ని పీల్చే జీవులు

37. శరీరంలోకి చేరిన విషపదార్థాలను నిర్వీర్యం చేసే అవయవం?

ఎ) గుండె బి) ఊపిరితిత్తులు

సి) కాలేయం డి) క్లోమం

38. కాలేయం నుంచి విడుదలైన పైత్యరసం ఏ పదార్థాలు జీర్ణం కావడానికి తోడ్పడుతుంది?

ఎ) పిండి బి) ప్రోటీన్‌లు సి) కొవ్వులు డి) కేంద్రకామ్లాలు

39. జున్ను తయారీలో తోడ్పడే ఎంజైమ్?

ఎ) అమైలేస్ బి) రెనిన్

సి) పెప్సిన్ డి) లైపేస్

40. మానవుని నోటిలోని మొత్తం అగ్రచర్వణకాల సంఖ్య?

ఎ) 4 బి) 6 సి) 12 డి) 8

41. మానవుని నాలుక గుర్తించే ప్రధానమైన మూల రుచుల సంఖ్య?

ఎ) 3 బి) 4 సి) 5 డి)6

42. కింది వాటిలో రుచి కానిది?

ఎ) తీపి బి) చేదు సి) ఉప్పు డి) కారం

43. మానవుని దంతాలపై ఎనామిల్ ఆరోగ్యంగా ఏర్పడటానికి తోడ్పడే మూలకం?

ఎ) ఐరన్ బి) కాల్షియం సి) ఫ్లోరిన్ డి) అయోడిన్

44. మానవుని జీవితంలో రెండుసార్లు ఏర్పడే దంతాల సంఖ్య?

ఎ) 32 బి) 20 సి) 12 డి) 6

45. జ్ఞానదంతాలు అంటే?

ఎ) మొదటి జత అగ్రచర్వణకాలు బి) మొదటి జత చర్వణకాలు

సి) రెండో జత అగ్రచర్వణకాలు డి) మూడో జత చర్వణకాలు

46. మానవుని పాల దంతాల్లో ఉండే చర్వణకాల సంఖ్య?

ఎ) 4 బి) 6 సి) 12 డి) 0

SAKSHI

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 డి | 2 బి | 3 సి | 4 బి | 5 ఎ |
| 6 బి | 7 సి | 8 సి | 9 బి | 10 సి |
| 11 ఎ | 12 సి | 13 బి | 14 ఎ | 15 ఎ |
| 16 సి | 17 ఎ | 18 ఎ | 19 సి | 20 డి |
| 21 సి | 22 ఎ | 23 డి | 24 బి | 25 సి |
| 26 డి | 27 ఎ | 28 బి | 29 బి | 30 బి |
| 31 డి | 32 డి | 33 డి | 34 సి | 35 డి |
| 36 డి | 37 సి | 38 సి | 39 బి | 40 డి |
| 41 బి | 42 డి | 43 సి | 44 బి | 45 డి |
| 46 డి | | | | |